విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, అక్టోబర్ 2023

కృష్ణా జలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్

ఈనెల 18న కడపలో రాష్ట్ర సదస్సు

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు

విశాలాంధ్ర - నంద్యాల : కృష్ణా జలాల పునఃపంపిణీ చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలపై ఆంధ్రప్రదేశ్ భవిష్యత్, రాయల సీమపై ప్రభావం అన్న అంశంపై ఈనెల 18న కడపలో జరుగనున్న రాష్ట్ర ప్రాజెక్టుల సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ కార్యాలయంలో గోడపత్రిక విడుదల చేయడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లాసహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ సోమన్న, సీపీఐ జిల్లాసమితి సభ్యుడు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లాకార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిని పున:పంపిణీ పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం కలిగించే బీజేపీ కుట్రలను తిప్పికొట్టి, వైసీపీ చేతగానితనాన్ని నిరసించాలని పిలువునిచ్చారు. అంత:రాష్ట్ర నదివివాదాల చట్టం 1956 ప్రకారం కృష్ణానది నీటివివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ 75 శాతం నీటి లభ్యత ఆధారంగా మొత్తం కృష్ణ నీటిలో 2130 టీఎంసీలుగా లెక్కగట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టీఎంసీలు, మహారాష్ట్రకు 525 టీఎంసీలు, కర్ణాటకకు 734 టీఎంసీలు కేటాయిస్తూ మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు కల్పిస్తూ తీర్పు చెప్పిందన్నారు. మళ్లీ మూడు రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇదివరకే బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను యధావిధిగా అమలు చేస్తూ మిగులు జలాలను కూడా 448 టీఎంసీలుగా లెక్కగట్టి మూడు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పర్యవసానం మిగులు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ, తెలుగుగంగ ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనున్నదని తెలిపారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిందన్నారు. ఒకవైపు కేసు విచారణలో ఉండగానే బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అడ్డగోలు నిర్ణయాలు చేసి అందల మెక్కాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్ర నీటి ప్రాజెక్టులపై కేంద్ర, రాష్ట్రపాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అంశాలపై ఈనెల 18న కడపలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సు

ను జయప్రదం చేయాలన్నారు. ఈసదస్సుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం ఏ గఫూర్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మాజీమంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసిరెడ్డి, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఓబులేసు, ఈశ్వరయ్య, రామచంద్రయ్య, హరినాథ్‌రెడ్డి, జగదీష్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

అంధులకు రూ. 6 వేలు పెన్షన్ ఇవ్వాలి

విశాలాంధ్ర - శిరివెళ్ల : తల్లి గర్భంలో నుండి అంధులుగా జన్మించిన అవయవ లోపం గల వ్యక్తులకు రాష్ట్ర ప్రభుత్వాలు రూ.6వేల పెన్షన్ తగ్గకుండా అందించాలని ఏపీ దివ్యాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియదాస్ డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు అనారోగ్యం బారిన పడి అవయవాలు పనిచేయని సందర్భంలో వైద్యుల ధృవీకరణ పత్రం ఆధారంగా రూ.5వేలు, రూ10 వేలు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం ఈ అంధులపై మానవతా దృక్పథంతో దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ జన్మకు ఈలోకాన్ని చూడలేని అందులకు జీవితపెన్షన్ ఎంత ఇచ్చిన తక్కువేనని మరియదాస్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో తప్పతాగి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యం పాలై అవయవాలు పనిచేయని వారికి నేటి ప్రభుత్వం వేలాది రూపాయలు పెన్షన్ ఇస్తూ లక్షలాది రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేస్తున్నదని తెలియ జేశారు.

కంటిచూపు లేని అంధులను రాష్ట్ర వ్యాప్తం గా గుర్తించి వారికి న్యాయబద్ధమైన పెన్షన్ అందించి ఆదు కోవాల్సిన అవసరం పాలక ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కార పోరాటానికి సిద్ధం కావాలి - ఏఐటీయూసీ

విశాలాంధ్ర- కర్నూలు : మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సుంకయ్య, ఆర్. సుగుణమ్మ, ఏఐటీయూసీ డోన్‌నాయకులు పుల్లయ్య, అబ్బాస్ మునిసిపల్ యూనియన్ నాయకులు చంద్రలు అన్నారు. మునిసిపల్ యూనియన్ నాయకుల సమావేశం శనివారం సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా సుంకయ్య మాట్లాడుతూసమస్యల పరిష్కారం కోసం ఆదివారం (నేడు) హిందూపురంలో సమావేశం జరగుతుందని అందరూ హాజరు కావాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వుందని, వేతనాలు పెంచడం లేదని, రెగ్యులర్ చేస్తామని సీఎం హామీ ఇచ్చారు కానీ, పట్టించుకోవడంలేదని మండి పడ్డారు. విధినిర్వహణలో

చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వలేదని, ఉద్యోగం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వలన్నారు. అందుకోసం పోరాటం ఉధృతం చేయడానికి చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వారు అన్నారు. మున్సిపల్ యూనియన్ నాయకులు చంద్ర, రంగ, మల్లేష్, ఇంతితియాజ్ కార్మికులు పాల్గొన్నారు.

కార్యకర్త మృతికి సంతాపం

విశాలాంధ్ర- బనగానపల్లె: స్థానిక పాత సిండికేట్ బ్యాంక్ ఏరియాకు చెందిన కరీముల్లా (67) మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీజనార్ధన్ రెడ్డి శనివారం భౌతికకాయం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, అత్తర్‌కలాం, హాజీ, హర్షద్, మురళీ మోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లోనూ తరగతులు నిర్వహించడం తగునా.. ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర- డోన్ : పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవు రోజుల్లోనూ తరగతులు కొనసాగిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలు శ్రీసుధ, సాయిశ్రీ, సిద్ధార్థ, అభ్యుదయ, వైష్ణవి కళాశాలలను ఏఐఎస్ఎఫ్ డోన్ మండల సమితి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డోన్ మండల సమితి నాయకులు మనోజ్, శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ డోన్ పట్టణంలో ఉండే ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యాంగా విద్యాసంస్థలను నడుపుతున్నారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సెలవు రోజులలో కూడా విద్యాసంస్థలు నడుపుతున్నారని, విద్యార్థులకు సెలవులు అనేవి వారి మానసిక ఆనందం కోసం ఇస్తున్నప్పటికీ ఈ ప్రైవేట్ విద్యా సంస్థలు అవన్నీ పట్టించుకోకుండా కేవలం చదువును తయారు చేసే మిషన్స్ లాగా విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకొస్తూ, సెలవు రోజులలో కూడా విద్యా సంస్థలు నిర్వహిస్తున్నారని వారు అన్నారు. ఈ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరితే వాటిని పట్టించుకోకుండా మామూళ్ళ మత్తులో ఉండిపోతున్నారనిమండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేసి సీజ్ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో అధికారుల ఆఫీస్ లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ముఖ్యనాయకులు సిద్ధార్థ, ధనుష్, కిషోర్, మహేష్, సుదర్శన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విరామ బైబిల్ తరగతులు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో చిన్నపిల్లలకు ఆదివారం నుండి విరామ బైబిల్ తరగతులను నిర్వహిస్తున్నట్లు సిఎస్ఐ చర్చి రెవరెండ్ సురేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయనపాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ పిల్లలకు ప్రతివారం ఆనవాయితీగా ఆదివారం పాఠశాల తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల్యంలోనే దైవమార్గంలో నడిపించడం, క్రమశిక్షణతో పాటు దైవభక్తిని అలవర్చుకోవడం నేర్పుతుందన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ చేయించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర - ప్యాపిలి : మండల కేంద్రమైన ప్యాపిలిలో శనివారం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవుల్లోనూ తరగతులు కొనసాగిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలైన శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలను ఏఐఎస్ఎఫ్ ప్యాపిలి మండల సమితి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి శివకేశవ మాట్లాడుతూ ప్యాపిలి పట్టణంలో ఉండే ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు పాటించకుండా ఇష్టా రాజ్యాంగ విద్యాసంస్థలను కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులను పట్టించుకోకుండా కేవలం చదువును తయారు చేసే మిషన్‌గా విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ సెలవురోజుల్లో కూడా విద్యాసంస్థలు నిర్వహించడం సమం జసం కాదన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే విద్యాసంస్థలపై గుర్తింపును రద్దుచేసి సీజ్ చేయాలని దీనికి సంబంధించిన అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వీరిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, బంగారప్ప, శివప్రసాద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి - నివాళలర్పించిన టీడీపీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని గుండంపాడు గ్రామానికి చెందిన మల్లెల ధానమయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం తుదిశ్వాస వదిలారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ తరపున అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. దీబగుంట్ల 40 వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి పెట్రోల్‌బంకు సమీపంలో లారీప్రమాదం జరిగినట్లు బాధితులు వివరించారు. మండల పరిధిలోని గుండంపాడు ఎస్సీ కాలనీలో మల్లెల దానమయ్య మృతితో విషాద ఛాయలు అలముకున్నాయి. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు రామ నాగిరెడ్డి, సర్పంచ్ పుల్లారెడ్డి, భాస్కర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: నాపరాళ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టరును వెనక నుండి లారీ ఢీ కొన్న రోడ్డు ప్రమాద సంఘటనలో ఒకరు మృతి చెందారు. మరో కూలీ గాయ పడ్డ ఘటన మండలంలోని నాగిశెట్టిపల్లి గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు సంజామల మండలం గిద్దలూరు గ్రామానికి చెందిన నీలి శ్రీనివాసులు (51) అనే కూలి నాగిశెట్టిపల్లి గ్రామం సమీపంలో రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. మరో కూలి గోపాల్ గాయపడ్డారు. పేరుసోమల గ్రామానికి చెందిన నజీర్ నాపరాళ్లను బెలుం నుండి పొద్దుటూరుకు ట్రాక్టర్‌లో నాపరాళ్లను తీసుకు వెళ్లేందుకు లోడింగ్ అన్లోడింగ్ కోసం శ్రీనివాసులు, గోపాల్ కూలీలను పిలుచు కున్నాడు. 13న బెలుం వద్ద ట్రాక్టర్లో నాపరాళ్లను నింపుకొని, అదే రోజు రాత్రి అక్కడే ఉండి శనివారం తెల్లవారుజామున ట్రాక్టర్లు వెళుతుండగా బళ్లారికి చెందిన లారీ డ్రైవర్ సర్వేష్ అతివేగంగా నిర్లక్ష్యంగా నాగిశెట్టిపల్లి వద్ద ట్రాక్టరును వెనుక నుండి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ శ్రీనివాసులను జమ్మలమడుగు ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందాడు. గోపాల్ స్వల్పంగా గాయపడ్డాడు. వేగంగా ట్రాక్టర్లను లారీ ఢీకొనడంతో ట్రాక్టర్ ట్రాలీలోని నాపరాళ్లన్నీ రోడ్డుపై పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ రమేష్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

నేడే సీపీఐ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రమైన జూపాడుబంగ్లా కర్నూలు -గుంటూరు రహదారి ప్రక్కన పార్కు ముందు భాగంలో కామ్రేడ్ యాళ్లూరి స్వామి రెడ్డి భవన్ సీపీఐ మండల నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం (నేడు) ఉదయం 11 గంటలకు ప్రారంభోత్సవం చేయనున్నట్లు సీపీఐ నాయకులు ఏం రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, కార్యవర్గసభ్యులు రఘురాంమూర్తి లతో పాటు సీపీఐ నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం బహిరంగసభ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సీపీఐ నాయకులు, ప్రజలు, కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమం జయప్రద చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహ, వహిదుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో ఊర్లకు వెళుతున్నారా..!

విశాలాంధ్ర - రుద్రవరం : దసరా పండుగ సెలవులకు ఊర్లకు వెళుతున్న వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మీ యొక్క విలువైన బంగారు, వెండి, నగదును సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. మీరు మీ ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లే సమయంలో పోలీసుస్టేషన్‌లోనూ సమాచారం ఇవ్వాలన్నారు. మీ నివాసాలకు దగ్గరలోని వారికి మీ ఇంటిని పరిసరాలను గమనిస్తూ ఉండాలని తెలిపారు.

నేటి నుండి దేవి శరన్నవరాత్రులు

ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్ పెండేకంటి సుబ్రమణ్యం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : దసరా నవరాత్రులు ఈనెల15 నుండి24 వరకు నవరాత్రులు జరుగును. కోవెలకుంట్ల వాసవి కన్యకా పరమేశ్వరి

దేవస్థానం నందు అంగరంగ వైభవంగా విద్యుదీప కాంతులలో కనీవినీ ఎరుగని విధంగా 9 రోజులు పాటు నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం వారు పెండేకంటి సుబ్రహ్మణ్యం తెలిపారు. అందులో భాగంగా దసరా నవరాత్రుల పత్రికను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు, యువజన సంఘం, మహిళా మండలి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కోవెలకుంట్ల ప్రజలందరూ కులమతాలకతీతంగా 9 రోజులు రాత్రి 7 గంటల నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకోవచ్చని సుబ్రహ్మణ్యం తెలిపారు.

చల్లా యూత్.. క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - అవుకు : మండల కేంద్రమైన అవుకులో దసరా పర్వదినం సందర్భంగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి యూత్ ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పర్వదినం సందర్భంగా చల్లా విగ్నేశ్వర్‌రెడ్డి యూత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదాన ఆవరణంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం లోగా పాల్గొనవలసిన టీములు ఎంట్రీ చేయించుకోవాలని వారు సూచించారు.

మొదటి బహుమతి రూ.15,000, ద్వితీయ బహుమతి రూ.10,000, మూడవ బహుమతి రూ.5,000ల నగదు బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ బహుమతులు స్వర్గీయ శాసన మండలి చల్లా రామకృష్ణారెడ్డి కుమారుడు వైసీపీ యువ నాయకుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి సొంత నిధులతో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎవరి కిట్టు వారే తెచ్చుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. బాల్ ఆర్గనైజర్స్ వద్దనే కొనాల్సి ఉంటుందని, తుది నిర్ణయం అంపైర్లదే నన్నారు. వివరాలకు రంగనాథ్, రమేష్, రఫీ, హుస్సేన్, పుల్లయ్యలను సంప్రదించాలని తెలిపారు.

ఆర్థిక బకాయిలు విడుదల చేయాలంటూ ఆక్రందన దీక్షలు - ఎస్టీయూ

విశాలాంధ్ర -ప్యాపిలి : ఉపాధ్యాయుల యొక్క ఆర్థిక బకాయిలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్టీయూ రాష్ట్రకార్యవర్గ సభ్యులు నాగరాజు, ప్యాపిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రమౌళి, చిన్నపరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్టీయూకార్యాలయంలో ఉపాధ్యాయులతో సహజం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్లుగా ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక పరమైన బకాయిలు చాలాపెండింగ్లో ఉన్నాయి. ఆర్జిత సెలవు బకాయిలు, జీవిత బీమా బకాయిలు, డీ.ఏ.బకాయిలు, 11వ పీఆర్సీ బకాయిలు ఇలా చాలా రకాల ఆర్థిక బకాయిలు ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్నాయి. వీటి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వాటి చెల్లింపులు జరగలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉపాధ్యాయులు ఈ చెల్లింపులు జరుగక చాలా నష్టపోతున్నారు. చాలా కాలంగా వీటి కోసం చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 1.75 లక్షల మంది ఉపాధ్యాయులకు ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఆర్థిక బకాయిలు అన్నింటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19 లోగా అన్నిరకాల ఆర్థిక బకాయిలు ప్రభుత్వం విడుదల చేయాల్సిందేనన్నారు. లేని పక్షంలో ఎస్టీయూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈనెల 20,21వ తేదీల్లో రెండు రోజుల పాటు ఎస్టీయూ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఉపాధ్యాయులకు పెండింగ్‌లో పెట్టిన ఆర్థికబకాయిల విడుదల చేయాలంటూ నిర సన చేస్తూ ఆక్రందన దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై ఆక్రందన దీక్షలను విజయవంతం చేయాలని ఎస్టీయూ ప్యాపిలి నాయకులు ఉపాధ్యాయులను కోరారు.

కార్యక్రమంలో ఎస్టీయూ ప్యాపిలి కార్యవర్గ సభ్యులు మద్దిలేటి, శ్రీనివాసులు, రామాంజనేయులు, మధుసూదన్, శివ తదితరులు పాల్గొన్నారు.

దసరాలోగా రెస్టారెంట్ పనులు పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర -నంద్యాల : చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి దసరాలోపు పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చేలా అందుబాటులోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ గ్రీన్‌కో ప్రతినిధులను సూచించారు. శనివారం పట్టణ శివారుల్లోని చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ వద్ద గ్రీన్‌కో ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెస్టారెంట్ భవన పున:నిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరిక రాలు, జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్, ఫుడ్ కౌంటర్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. చెరువులో బోటింగ్ చేసేందుకు వీలుగా అందుబాటులో ఉంచిన మోటార్ బోట్లు, ఫెడల్ బోట్లను కలెక్టర్ పరిశీలించారు. పనుల ప్రగతిపై జిల్లాటూరిజం అధికారి సత్యనారాయణ కలెక్టర్‌కు నివేదించారు.

ఉపాధి లేక రాష్ట్ర ప్రజలు వలస

విశాలాంధ్ర - గడివేముల : రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు సత్య నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ పార్టీ రాష్ట్రమైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రం నుంచి చంద్రబాబు ను దూరం చేసేదానిలో ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు చర్యలు చేపడితే బాగుటుందన్నారు. బాబుకు ఉన్న చర్మ సమస్యల కారణంగా ఇబ్బందులు పడుతున్నారనీ ఆయనను తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలన్నారు. బాబును 34 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్‌రెడ్డి దుర్మార్గపు చర్యకు నిదర్శనమన్నారు. క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబు ని ఆరోగ్యపరంగా దెబ్బకొట్టేందుకే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు చర్మ సంబంధ సమస్య కారణంగా వేడినీళ్లు అందించాలని కోరారు. ఈ విషయాన్ని జైలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. డీహైడ్రేషన్‌తో అస్వస్థతకు గురయ్యే వరకు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లో ఇదంతా కావాలనే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక నిపుణుల బృంద పర్యవేక్షణలో ఉంచాలని ఆయన కోరారు.

ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు అరెస్టు- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా, ఆత్మకూరు పోలీసు స్టేషనులో ఇటీవల నమోదయిన ఆర్టీసీ బస్సులో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.11 లక్షల నగదు, 3 కేజీల గంజాయి, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు జిల్లా, గోనెగండ్ల మండలం, ఎర్రబాడు గ్రామానికి చెందిన గొల్ల సంజన్న మూడు లారీలు ఉల్లిగడ్డలను ఇతర రైతుల నుండి కొనుక్కొని వాటిని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మార్కెట్‌లో అమ్మడంతో వచ్చిన నగదు రూ.11 లక్షలను బ్యాగులో పెట్టుకొని ఈనెల 7న విజయవాడ

నుండి అనంతపురంకు పోయే ఇంద్ర బస్సు ఎక్కి కర్నూలుకి వస్తుండగా, అదే బస్సులో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు గుంటూరు బస్టాండ్‌లో ఎక్కి పక్క సీట్‌లో కూర్చొని ప్రయాణిస్తూ సంజన్న నిద్రపోయిన సమయంలో రూ.11 లక్షలను దొంగలించి, దోర్నాల వద్ద దిగిపోయారనే అనుమానంతో సంజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో నిందిలు అయిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బిజానూర్ తాలూకాకు చెందిన మహమ్మద్ ఇక్రమ్, వసీంలను శనివారం ఆత్మకూరు పట్టణ శివార్లలో అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.10,77,500 నగదు, 3 కేజీల గంజాయి ప్యాకెట్లు, 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేవలం వారం రోజుల్లో డీఎస్పీ పర్యవేక్షణలో కేసును ఛేదించిన ఆత్మకూరు సీఐ నాగభూషణ్, నంద్యాల సీసీఎస్ సిఐలు రామకృష్ణ, సాదిక్ అలీ, ఆత్మకూరు ఎస్ఐలు కృష్ణమూర్తి, వెంకట నారాయణరెడ్డి, వెలుగోడు ఎస్ఐ వెంకటప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ బాలకృష్ణ వారి సిబ్బందిని ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఓటింగ్ యంత్రాల పరిశీలన ఏర్పాట్లు సిద్ధం చేయండి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల : ఈనెల 16 సోమవారం నుండి ప్రారంభ మయ్యే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ డీఆర్వో పుల్లయ్య, ఆర్డీవో శ్రీనివాసులను ఆదేశించారు. శనివారం టెక్కె మార్కెట్ యార్డు గోడౌన్లో భద్రపరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుండి నవంబరు 10వ తేదీ వరకు నిర్వహించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమస్థాయి పరిశీలనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని డీఆర్వోను ఆదేశించారు. ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్లో పరిశీలనకు అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, టీవీ, లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫ్లెక్సీ బ్యానర్ ఏర్పాటు చేయడంతో పాటు బెల్ ఇంజనీర్లకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర స్టేషనరీ సామాగ్రి కొరత లేకుండా చూసుకోవాలన్నారు. బిల్డింగ్ చుట్టూరా బారికేడింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు మంజూరు చేసిన వ్యక్తులనే లోపలికి అనుమతించాలన్నారు. మెటల్ డిటెక్టర్‌ను ఏర్పాటు చేసి ప్రతివ్యక్తిని తనిఖీచేసి లోపలికి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ మహేశ్వరరెడ్డిని ఆదేశించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా ఓటింగ్ యంత్రాల పరిశీలన పర్యవేక్షించేందుకు సీసీ నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 12 మంది బెల్ ఇంజనీర్లు, 50 మంది మున్సిపల్ సచివాలయ సిబ్బంది, 40 మంది రెవెన్యూ సిబ్బందిని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలనకు వినియోగిస్తున్నట్లు డిఆర్వో కలెక్టర్ కు వివరించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులకు జారీచేసిన గుర్తింపు కార్డుదారులను మాత్రమే లోపలికి అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. అనిల్ అమృత రాజు (వైసీపీ), పూల నరసింహులు (సీపీఎం), రంగనాయుడు (సీపీఐ), సయ్యద్ రియాజ్ (కాంగ్రెస్), శివ రామిరెడ్డి (టీడీపీ), నంద్యాల తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవక్త జీవితంపై సీరత్ క్విజ్ పరీక్ష

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం నేషనల్ పబ్లిక్ స్కూల్ నడిగడ్డ నందు జమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిరత్ క్విజ్ 2023 పరీక్ష దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సి.ఇసాక్ బాషా మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం గారి జీవిత చరిత్ర ఆధారంగా వారి యొక్క సూక్తులు, జీవిత విధానాన్ని అందరికీ అందించాలని సంకల్పంతో జమాన్ ఫౌండేషన్ వారు గత 8 సంవత్సరాల నుండి చేస్తున్న కృషి గురించి కొనియాడారు. చిన్నారులకు ప్రవక్త గురించి తెలియజేసే అవకాశం కలుగుతుందన్నారు. జమాన్ ఫౌండేషన్ సీరత్‌క్విజ్ కో-ఆర్డినేటర్ నవభారత్ హుస్సేన్ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నారులను మొహమ్మద్ ప్రవక్త జీవిత విధానం ద్వారా వారి యొక్క నడవడికలో ఓర్పు, సహనం, మంచి అలవాట్లు నేర్చుకుంటున్నారన్నారు. జమాన్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు ఎం.వి. జమాన్ మాట్లాడుతూ సీరత్ క్విజ్ ప్రతి సంవత్సరం నిర్వహించడానికి సహకరిస్తున్న మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సహకరించడం ద్వారా అల్లా వారికి ఎంతో మేలు చేస్తాడన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలాముల్లా, నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ ఖాజా హుస్సేన్, రాయల్ స్కూల్ కరెస్పాండెంట్ ఇసాక్ భాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు తిక్కస్వామి 44వ ఆరాధనోత్సవం

విశాలాంధ్ర - అవుకు : మండల పరిధిలోని చెన్నంపల్లిలోని యోగేశ్వర తిక్క స్వామి 44వ ఆరాధన ఉత్సవాలు ఆదివారం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిక్క స్వామి మఠంలో ఆరాధన సందర్భంగా ఉదయము భగవద్గీత పారాయణం, స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, సమాధి వద్ద ప్రార్థన, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, రాత్రికి భజన సంఘాల భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని తిక్కస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వెక్కిరిస్తున్న ఎర్రపండు..ఆకాశం నుండి పాతాళనికి పతనం

విశాలాంధ్ర -దేవనకొండ : పంట కూరలో టమోటా పాత్ర కీలకమైనది. గత నెల కిందట కిలో రూ.200 దాక ధర పలికి కూరగాయలలో రారాజుగా నెలన్నర పాటు కొండేకి దిగలేదు.అలాంటిది నేడు రూ,1కి పడిపోయింది. ధర వస్తుందని ఆశించి రైతులు మండలంలో అధికంగా సాగు మొదలు పెట్టారు కొన్ని చోట్ల ఆశించినంతగా లేని పంటల ను తొలగించి దాదాపు ఐదు వందల హెక్టార్లు పైగా టమో టా సాగు చేశారు. మన ప్రాంతంలోని పంట దిగుబడి మొదలైన సమయానికి ధర అమాంతం నేల చూపులు మొదలు కావడం జరిగింది. నేడు మార్కెట్ లో పలుకు తున్న ధరలకు రైతులు పంట కోత కోయకుండా పొలాల్లో నే అలాగే వదిలేస్తున్నారు. ఆకాశం నుండి పాతాళంలోకి అన్నట్లుగా ఎర్రపండు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి మారిం ది. వేలాది రూపాయలు పెట్టుబడులు మట్టిలో పోసిన పన్నీరులా మారిందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ధరల స్థిరికరణ నిధి రూ. లక్ష కోట్లు ఏర్పాటు చేసి ప్రతి రైతుకి మద్దతు ధర కల్పించేలా చూస్తామని హామీ నేడు ఆ దిశగా ఆలోచనలు చేయకపోగా హామీలు గాలి మాటలుగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆయాలకు పని భారం తగ్గించాలి

ఏపీ ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిశివ బాలకృష్ణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాలకు పని భారం తగ్గించాలని ఏపీ ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శివ బాలకృష్ణ డిమాండ్ చేశారు. కర్నూలులోని జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ యూనియన్ ముఖ్యుల సమావేశం జిల్లా అధ్యక్షురాలు సుంకమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శివ బాలకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా డిప్యూటీ సెక్రటరీ కృష్ణలు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ఆవరణ, టాయిలెట్స్ క్లీన్ చేయడానికి ప్రభుత్వం ఆయాలను నియమించిందని,వారికి గౌరవ వేతనంగా 6000 ఇస్తుండన్నారు. ప్రభుత్వం ఉదయం,మధ్యాహ్నం, సాయంకాలం మూడుపూటల క్లీన్ చేయాలని,అదేవిధంగా పాఠశాల ఆరంభం నుంచి సాయంకాల వరకు ఆయాలు పాఠశాలలో ఉండాలని వారిపై పని ఒత్తిడి పెడుతున్నారన్నారు.అలాగే స్కూల్ మర్జ్ ప్రక్రియలో తీసేసిన ఆయాలను మరోచోట విధులకు ఇవ్వాలని వీరు మిగతా ప్రభుత్వ ఉద్యోగస్తుల వలె ఎనిమిది గంటల పని చేస్తున్నారన్నారు. ఆయాలకు సమాన పనికి సమాన వేతనం లేదంటే సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఒక్కసారి పనిలో చేరిన ఆయ62 ఏళ్ల వయసు వచ్చేంతవరకు తొలగించరాదని డిమాండ్ చేశారు. ప్రభు త్వం వీరికి వేతనం పెంచకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సంజీవులు, ఏఐటీ యూసీపట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశు, చంద్ర,స్కూల్ ఆయా యూనియన్సభ్యులు సిద్ధమ, లక్ష్మీదేవి ,అనిత, ఆశీర్వాదమ్మ, మహాదేవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

19న ముఖ్యమంత్రి ఎమ్మిగనూరుకు రాక

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు ఈనెల 19వ తేదీన రానున్నారు. నియోజకవర్గానికి మొట్ట మొదటిసారిగా వైయస్ఆర్ చేయూత పథకాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నారు. కార్యక్రమం ఏర్పాట్లను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి వీవర్స్ కాలనీ మైదానం సభ స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ నాయకులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

16న జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-కర్నూలు : ఈనెల 16 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఇన్చార్జిగా బాబురావు ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యత వహిస్తున్న బాబురావు ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడాన్నే ఆదోని కాంగ్రెస్ పార్టీ వర్షం వ్యక్తం చేస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి నీలకంతప్ప, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్ దోక,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు పలువుర హర్ష వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నీలకంతప్ప మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమిష్టి కృషితో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్,దేవిశెట్టి వీరేష్,శ్రీనిత్,మనియార్, ఇర్ఫాన్,నాగేష్,మద్దిలేటి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని ఎస్టియు సీనియ ర్ ఉపాధ్యాయులు తిమ్మప్ప డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎస్టీయు భవన్లో డివిజన్ స్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ పదోన్నతుల వలన ప్రాథమిక పాఠశాలలు మూతపడే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిం చారు. పాఠశాలలో ఉపాధ్యాయులకు బోధ నేతల పనులు నానాటికి ఎక్కువ నాణ్యమైన బోధనకు కనుమరుగయ్యే పరిస్థితులు దాపరించి ఉందన్నారు. సమావేశంలో శ్రీనివాసులు,కాశీ విశ్వనాథ్ శాస్త్రి,హనుమన్న, ఎం.శ్రీనివా సులు,జ్యోతి మూర్తి, రామ్మోహన్ రెడ్డి,నారాయణ తదితరులు ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పత్తికొండ : సీఎం సహాయ నిధి కింద మంజూరైన నాలుగు లక్షల 50 వేల రూపాయల చెక్కులను శనివారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం జరిగిందన్నారు.ఆరోగ్యశ్రీ కింద వర్తించని వ్యాధులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీదేవికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, నాయకులు కురవాల హుస్సేన్, బనగాన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట ఆలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అరికెర తండాలో శనివారం సిఐ వెంకటేశ్వర్లు సెబ్ సీఐ వెంకట్ ఎస్సై శ్రీనివాసులు పోలీసు విస్తృత దాడులు చేసి 450 లీటర్ల బెల్లం చేశారు ముగ్గురిని అరెస్టు చేశామని, 296 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీన పరుచుకుందామని, ఎస్సై తెలిపారు హొలగుంద పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు చేశామని, మిగిలిన రెండు కేసులు ఆలూరు పోలీస్ స్టేషన్లో నమోదయాయని అన్నారు. బన్నీ ఉత్సవం సందర్భంగ కొత్తపేట,అరికెర,తాండ కొండల్లో పోలీసు విస్తృత దాడులు నిర్వహించామని అక్రమ కర్ణాటక సారా రవాణా నాటు సార తయారీలో పై గట్టి గావహించామని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే అలాంటి వారిని చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.పోలీస్ దాడుల్లో ఆస్పరి ఎస్సై ఆలూరు పోలీస్ సిబ్బంది, సెబ్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - పత్తికొండ : మండలంలోని పందికోన గ్రామానికి చెందిన రేవతి రాష్ట్రస్థాయి కోకో పోటీల కు ఎంపిక కావడం జరిగింది. ఇటీవల కర్నూలు జిల్లాలో జరిగిన అండర్ 17 జిల్లాస్థాయి కోకో పోటీలలో రేవతి, చక్కటి ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రెహమాన్, పిడి మధుసూదన్, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు లు అభినందించారు.

రైతుల మహా ధర్నా విజయవంతం కోసం సీపీఐ ప్రచారం

విశాలాంధ్ర - పత్తికొండ : ఈనెల 16న కర్నూలు కలెక్టరేట్ ముందు సిపిఐ తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని దేవనబండ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సరైన వర్షాలు లేక ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసిన ప్రధాన పంటలన్నీ ఎండిపోయి తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, తక్షణమే కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, ఎకరాకు నలభై వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇచ్చి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట పెట్టుబడికి బ్యాంకుల్లో తీసుకున్న అన్ని రకాల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న కర్నూలు కలెక్టరేట్ ముందు తలపెట్టిన మహా ధర్నాకు పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో రైతులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, నాయకులు జయన్న, వెంకటేశ్వర రెడ్డి, వీరేష్, పకీరప్ప, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : రైతుల మహా ధర్నా విజయవంతం కోసం సిపిఐ కరపత్రాల పంపిణీ, విస్తృత ప్రచారం. కర్నూలు జిల్లాను కర్నూలు జిల్లాగా ప్రకటించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30,000 పరిహారం చెల్లించాలని ఈ నెల 16వ తారీఖున కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే మహాధర్నాను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దేవనకొండలో కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసరావు మాట్లాడుతూ కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పంటవేసి నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సిపిఐ,ఏ.పీ.రైతు సంఘం జిల్లా సమితి పిలుపుమేరకు 16.10.2023 తేదీన సోమవారం ఉదయం 10:30 గంటలకు కర్నూలు కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించడం జరుగుతు న్నది. కావున కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు మహాధర్నాకు రైతులు తప్పకుండా రావలసింది కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు భాస్కర్, రవి, వెంకటేష్, తిక్కయ్య, రామస్వామి, రామాంజనేయులు, సురేంద్ర, సుల్తాన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

కర్నూలు సిటీ: కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ అక్టోబర్ 16న సీపీఐ - ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కల్లూరు మండలం చిన్నటేకూరు, పెద్దటేకూరు గ్రామలలో ర్యాలీ నిర్వహించారు. సిపిఐ, రైతుసంఘం నాయకులు దంభోళం శ్రీనివాసరావు, ఏపీ రైతు సంఘం పెద్దటేకూరు గ్రామనాయకులు పుల్లన్న, సురేంద్ర యాదవ్, గ్రామరైతు లు పాల్గొన్నారు.

వెల్దుర్తి రూరల్ : వర్షాలు లేక, వేసిన పంటలు సరిగ్గా దిగుబడులు రాక, పెట్టిన పెట్టుబడులకు అప్పులు ఎలా తీర్చాలో తెలియక దీనవ స్థలోఉన్న రైతన్నలను ఆదుకోవాలని, కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం టి.కృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పంట వేసి నష్టపోయినరైతులందరికీ నష్టపరిహారం రూ.50 వేలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ, ఏపిరైతు సంఘం జిల్లా సమితి పిలుపుమేరకు ఈనెల 16వ తేదిన కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : ఈ నెల 17న అనంతపురంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మికసఘం తాలుకా కార్యదర్శి శేషుకుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక హమాలి సంఘం కార్యాలయంలో మునిస్వామి అధ్యక్షతన ఎపి వ్యవసాయ కార్మికసఘం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా శేషుకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు కురవని కారణంగా వ్యవసాయ కూలీల, రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వర్ష భావ పరిస్థితుల కారణంగా భూముల్లో వేసిన పంటలను పాపి(దున్ని)వేయడం జరిగిందన్నారు.పొలాల్లో భారీగా పెట్టుబడులు పెట్టి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ కార్మికులకు పనులులేకపోవడంతో పల్లెలు వదలి పట్టణాలకు వలసలు పోతున్నారని,వలసల నివారణ పట్ల ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆయన ఆదోళన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులులేనప్పుడు ఉపాదిహామి పథకం పనులు పెట్టి వలసలను నివారించాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆరోపించారు.వెంటనే ఉపాది హామి పథకం పనులను కల్పించి, వలసలను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు,వ్యవసాయ కార్మికుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విదానాలపై చర్చించేందుకు, అలాగే రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను అధిగమించేందుకు,వలసల నివారణకు తక్షణమే ఉపాధీ పనులను పెట్టి వ్యవసాయ కూలీలను,పేదలను,రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బి,కె,యం,యు)ఆద్వర్యంలో ఈనెల 17న అనంతపురంలో జరిగే రాష్ట్ర సదస్సుకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలిపునిచ్చారు.అనంతరం పట్టణంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు కలుసుకొని కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రంలో వ్యవసాయ కార్మికసఘం రాష్ట్రసమితి సభ్యురాలు విజయభారతి యాదవ్,మహేష్,రవీంద్రనాధరెడ్డి,తిమ్మప్ప,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రభుత్వ నిబంధన అతిక్రమిస్తూ అక్రమ వసూళ్లతో కళాశాలలో నడుపుతున్న అక్షరాస్త్రి బాలాజీ జ్యోతిర్మయి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్,బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు శనివారం ఆ కళాశాలల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమలు నిర్వహించారు. సెలవు దినాలలో తరగతుల నిర్వహించడం విద్యార్థులు చిన్న వయసులో మనశ్శాంతిని కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్నారని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు దస్తగిరి,బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్, ఏఐఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మహేంద్ర తెలియజేశారు. జీవో నెంబర్ ఒకటి ప్రకారం ప్రతి విద్యా సంస్థల్లో ఎటువంటి నోటీసు బోర్డు లేకుండా విద్యార్థులు తల్లిదండ్రులతో వేలకు వేల క్రమంగా ఫీజులు అసలు చేస్తున్నారని వాపోయారు. ప్రధానంగా అక్షర శ్రీ ఇంటర్మీడియట్ కళాశాల బోర్డు లేకుండా ఓ ప్రైవేట్ బిల్డింగులు కళాశాల నడపడం విద్య శాక అధికారులకు తెలియదా అంటూ నిలదీశారు. విద్యార్థులకు నిలువుటద్దంలో జరుగుతున్న అన్యాయం కనిపిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. ఏనాడైనా విద్యాసంస్థలపై విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడుతున్న విద్యాసంస్థలు గుర్తించి చర్యలు తీసుకున్న దాఖలాలో లేకపోయాయన్నారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా మేల్కొని విద్యార్థుల తల్లిదండ్రులు మార్చే విధంగా విధులు నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో వీరేంద్ర,లక్ష్మీనారాయణ,ప్రభ, అభి మిత్రా,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : క్రీడలు మానసిక ఉల్లాసం ఇస్తుందని ప్రముఖ సినీ నిర్మాత,వైసిపి నాయకుడు అగ్రహారం నాగిరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని టేస్టీ బౌల్ రెస్టారెంట్ నిర్వాహకులు, క్రికెటర్ అగ్రహారం విజయ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో ఎమ్మిగనూరు ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ స్థానిక వీవర్స్ కాలని గ్రౌండ్ లో ప్రారంభమయ్యాయి. క్రీడలు ను సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి ,వైసిపి నాయకులు అగ్రహారం వీరారెడ్డి, వగరూరు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ తాలూకా అధ్యక్షులు బీ శ్రీనివాసనాయుడు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా వైపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను 10 రోజుల పాటు నిర్వహిస్తాం.ఇందులో గెలిచిన వారికి సీల్డ్తో నగదు బహుమతులు అందజేస్తాం. స్నేహభావం ,క్రీడ స్ఫూర్తి తో అడాలని అన్నారు. క్రీడాకారులు ఇటువంటి పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అగ్రహారం రామి రెడ్డి, టేస్టీ బౌల్ యజమాని , అగ్రహారం వినోద్ రెడ్డి, ఇరు జట్ల కెప్టెన్లు అగ్రహారం విజయ్ కుమార్ రెడ్డి, తట్టే అనిల్ కుమార్, పాత్రికేయులు శరత్ కుమార్,రజాక్,క్రీడాకారుడు నారాయణ, పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర - ఆస్పరి : మండలంలోని శంకరబండ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ హనుమంతు(56) శుక్రవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఇంట్లో అందరితో కలివిడిగా మాట్లాడుతూనే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పరిలో ప్రైవేటు వైద్యున్ని దగ్గర ప్రాథమిక చికిత్స అనంతరం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేయగా అక్కడి నుండి అంబులెన్స్ లో కర్నూలుకు తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. హనుమంతు మృతితో మండల ప్రజలు, అధికారులు, శంకరబండ గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన మృతికి శంకరబండ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, వైయస్సార్సీపీ కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు తదితరులు పార్థదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు అంత్యక్రియాల్లో పాల్గొన్నారు.

కళ్లను సంరక్షించుకోవడం మన బాధ్యత

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : శరీరంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని డాక్టర్ జయప్రకాష్, లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, బాలసాయి కంటి ఆస్పత్రి, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక సత్యనిధి మెడికల్స్ లో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మంది నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కంప్యూటర్ పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ప్రాక్టీషనర్ ఎండీ హసీనా, సత్య నిధి మెడికల్స్ ప్రొప్రైటర్ శ్రీనివాసరావు, ఇరుడైట్ ఫార్మాసిటికల్ ప్రొప్రైటర్ కే రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర -హొళగుంద : మండలంలోని నెరకిణి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం ఈ నెల 24న జరగనున్న సందర్భంగా ప్రజలు భక్తులు బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. నేరానికి లో శనివారం జరిగిన బన్నీ అవగాహన సదస్సులు ఆయన మాట్లాడుతూ బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకొని అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవంలో ఎలాంటి మారణాయుధాలు ,రింగు కట్టెలు ,అనుకట్టలు లేకుండా పాల్గొనాలని ఎలాంటి రక్తపాతం లేకుండా ప్రశాంతంగా సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. పండుగ సందర్భంగా అక్రమ కర్ణాటక సారా తీసుకువచ్చిన, అమ్మిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అవగాహన సదస్సులో సర్పంచ్ వన్నమ్మ, వైకాపా నాయకులు వీరనాగప్ప,సోమప్ప,పోలీసులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అక్రమంగా చెరువులో మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని సూదేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులో ఎర్రమట్టిని అక్రమంగా వైసిపి నాయకులు అండదండల తోని కొన్ని వందల ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ స్థానికకార్యాలయంలోమాట్లాడుతూ సుదేపల్లె గ్రామంలో ఐదు రోజుల నుంచి చెరువులలో ఎర్రమట్టి తరలిస్తున్న రెవెన్యూ అధికారులు కానీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పట్టించుకోక పోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. చెరువులలో భూగర్భ జలాలు రోజురోజుకు తరలిపోతుంటే అధికారులు మాత్రం ముడుపులు తీసుకొని మామూలు మత్తులో నిద్రపోతున్నట్టుఉన్నారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కానీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గాని పర్మిషన్ లేకుండా ఎర్ర మట్టిని తరలిస్తున్నటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారుహెచ్చరించారు. సిపిఐ నాయకులు ఎల్లప్ప, బాషా, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్యామ్, సురేష్,నాయకులు పాల్గొన్నారు.

బాబు వెంటే అంటూ పాదయాత్ర



విశాలాంధ్ర - చిప్పగిరి : చంద్రబాబు అక్రమ అరెస్టు చేసి రాజమండ్రి కారాగారంలో ఉంచడం ప్రస్తుత ప్రభుత్వంకే దక్కుతుందని టిడిపి మండల కార్యదర్శి అశోక్ యాదవ్ అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గం టీడిపి ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఆలూరు నుండి బెల్లె గుండు ఆంజనేయస్వామి దేవాలయం వరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఎత్తివేసి విడుదల చేయాలంటూ టిడిపి నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి భాస్కర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, అక్రమ కేసు నుంచి బయటకు రావాలని శనివారం టిడిపి మంత్రాలయం ఇంచార్జీ తిక్కారెడ్డితోపాటు ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఉమాపతినాయుడు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన గిడ్డ ఆంజనేయ స్వామివారికి అమవాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, నాయకులు మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, ఆర్ టి ఎస్ కన్వీనర్ దశరథరాముడు, నరసన్న, అంజి, మహాదేవ, నరసప్ప, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.